సాక్షి
పశ్చిమగోదావరి

ఆదివారం । 24 । సెప్టెంబర్ । 2023



రొయ్యల కమీషన్ వివాదం

పాలకొల్లు మండలం తిల్లపూడిలో రొయ్యల కమీషన్ విషయంలో తలెత్తిన వివాదంతో ముగ్గురు ఆత్మహత్యకు యత్నించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. 8లో ▸




భారీ వర్షం.. రోడ్లు జలమయం

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, రోడ్లు జలమయమయ్యాయి. 8లో ▸



క్లీనర్ మృతి

తణుకులోని ఓ ప్రైవేట్ స్కూల్ వద్ద పాఠశాల బస్సులను పార్కింగ్ చేస్తుండగా వాటి మధ్య ఇరుక్కుని తీవ్ర గాయాలపాలైన బస్సు క్లీనర్ మృతి చెందాడు. 8లో ▸



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

పశ్చిమ గోదావరి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 08816-221458 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
ఆచంట	రూ. 605/-
పాలకొల్లు	రూ. 580/-
నరసాపురం	రూ. 845/-
భీమవరం	రూ. 865/-

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
ఉండి	రూ. 885/-
తణుకు	రూ. 885/-
తాడేపల్లిగూడెం	రూ. 930/-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

24-09-2023

న్యూస్‌రీల్

సబ్‌జైలు తనిఖీ



ఆహారాన్ని పరిశీలిస్తున్న జడ్జి శ్రీనివాస్

నరసాపురం: నరసాపురం జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్ శనివారం మధ్యాహ్నం స్థానిక సబ్‌జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ, వసతులు, ఖైదీలకు అందుతున్న వైద్య సదుపాయాలు, ఆహార నాణ్యతను పరిశీలించారు. స్థానిక పరిస్థితులపై ఖైదీలను ఆరా తీశారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీనివాస్ మాట్లాడుతూ రిమాండ్ ఖైదీలకు నిబంధనల మేరకు ఆహారం, ఆరోగ్య సేవలు అందించాలని జైలు అధికారులను ఆదేశించారు. బెయిల్ కోసం న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేకపోతే మండల న్యాయసేవాధికార సంస్థను సంప్రదించవచ్చని ఖైదీలకు జడ్జి శ్రీనివాస్ సూచించారు. జైలు సూపరింటెండెంట్ టి.అప్పారావు, న్యాయవాది కె.శిరీష ఆయన వెంట ఉన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ తప్పనిసరి



కోర్టు ఆవరణలో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: ఆరోగ్యమే మహాభాగ్యమని ఉద్యోగులంతా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని భీమవరం సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి జిల్లా ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఒత్తిళ్లతో ఆరోగ్యంపై అశ్రద్ధ చూపుతున్న ఉద్యోగులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం ద్వారా అనారోగ్య సమస్యలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. వైద్యులు వీఎస్‌జీఎస్ రాజేష్ రెడ్డి, కె.జేరుష వైద్య పరీక్షలు చేశారు. న్యాయమూర్తులు ఎ.పవన్‌కుమార్, ఎ.సురేష్‌బాబు, డి.ధనరాజు, బార్ అసోసియేషన్ కార్యదర్శి పి.రమేశ్‌బాబు, ట్రెజరర్ బి.అశోక్‌బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక లడ్డూ రూ.7 లక్షలు

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): జీలుగుమిల్లి మండలం పి.అంకంపాలెంలో శనివారం రాత్రి నిర్వహించిన గణేశుడి 20 కిలోల లడ్డూ వేలంలో రికార్డు స్థాయిలో ధర పలికింది. వేగేసిన కేశవరాజు ఆధ్వర్యంలో కోదండ రామాలయ కమిటీ సభ్యులు రూ.7.06 లక్షలకు లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. గతేడాది ఇదే మండపంలో లడ్డూ సుమారు రూ.4 లక్షల ధర పలకగా ఈ ఏడాది అత్యధిక ధర పలకడం ప్రత్యేకతను చాటుకుంది.

వినియోగదారుల క్లబ్బులతో
హక్కులపై చైతన్యం

- హైస్కూల్ విద్యార్థులకు అవగాహన
- జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో 211 క్లబ్బుల ఏర్పాటు
- ఉపాధ్యాయులకు ముగిసిన శిక్షణ



భీమవరంలోని పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్‌లో క్లబ్ కమిటీతో ఉపాధ్యాయులు

సాక్షి, భీమవరం: వినియోగదారుల ఉద్యమాన్ని మరింత చైతన్యవంతం చేయడానికి ప్రభుత్వం సరికొత్తగా పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్బులు ఏర్పాటు చేస్తోంది. ఇటీవల వినియోగదారులు పలు మోసాలకు గురవుతున్నారు. కాలం చెల్లిన సరుకులు, మందుల విక్రయం, విక్రయించిన సరుకులకు రశీదులు ఇవ్వకపోవడం, నకిలీ సరుకులు, హోటళ్లలో పరిశుభ్రత పాటించకపోవడం, కుళ్లిన, నిల్వ మాంసాల విక్రయాలు జరుగుతున్నాయి. అయితే వినియోగదారులకు పలు హక్కులున్నా వాటిని ఎలా పొందాలో అవగాహన లేకపోవడంతో మిన్నకుండిపోతున్నారు. గతంలో పట్టణాల్లోని వినియోగదారుల సంఘాలు దగా పడిన వినియోగదారులకు అండగా ఉండి అక్రమాలకు పాల్పడిన వ్యాపారులపై పోరాటం చేసేవి. ఇటీవల వినియోగదారుల సంఘాలు కూడా తమ ఉనికిని కోల్పోతున్నాయి.

211 హైస్కూళ్లలో ఏర్పాటు

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారుల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వం నూతనంగా హైస్కూళ్లలో వినియోగదారుల క్లబ్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు జిల్లాలోని 211 జిల్లాపరిషత్, మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులతో వినియోగదారుల క్లబ్‌లు ఏర్పాటుచేస్తోంది. స్కూళ్లలో ఏర్పాటుచేసే క్లబ్బుల ద్వారా సెమినార్లు, వర్క్‌షాప్‌లు, చర్చలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తారు. స్కూల్‌లో టీచర్ గైడ్స్, విద్యార్థి ఆఫీస్ బేరర్లతో క్లబ్‌లు ఏర్పాటుచేస్తారు. వీటి ద్వారా వినియోగదారులకు అవగాహన కల్పించడం, హక్కులు తెలియజేయడం, బాధ్యతలను పెంపొందించేందుకు చర్యలు చేపట్టింది. అలాగే ఆహార భద్రత, కల్తీని ఎదుర్కోవడం, దేశంలో సైబర్ చట్టాలు, డిజిటల్ అక్షరాస్యత, కార్పొరేట్ సామాజిక బాధ్యత, తప్పుదోవ పట్టించే ప్రకటనలు వంటి వివిధ అంశాలపై సెమినార్లను నిర్వహిస్తోంది. పాఠశాలల్లో 8, 9వ తరగతి విద్యార్థుల్లో ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, కార్యదర్శి, కోశాధికారి, మరో ఐదుగురితో కమిటీ ఏర్పాటు చేయగా మిగిలిన విద్యార్థులు క్లబ్‌లో సభ్యులుగా ఉంటారు. క్లబ్‌ల నిర్వహణపై ఇప్పటికే పాఠశాలల్లో టీచర్స్ గైడ్స్‌కు శిక్షణ పూర్తి చేశారు.

“

మోసాలను అరికట్టేలా..



వినియోగదారుల్లో చైతన్యం తీసుకురావడానికి పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్బులు ఏర్పాటు చేస్తున్నాం. జిల్లాలోని 211 ఉన్నత పాఠశాలల్లో క్లబ్బులు ఏర్పాటుకానున్నాయి. విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులు, పరిసర ప్రాంతాల్లో ప్రజల్లో వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పిస్తాం. దీంతో వస్తు వినియోగంలో అక్రమాలు, అవకతవకలను అరికట్టవచ్చు.

– ఆర్.వెంకటరమణ, జిల్లా విద్యాశాఖాధికారి, భీమవరం

శుభ పరిణామం



పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్బుల ఏర్పాటు శుభ పరిణామం. విద్యార్థి క్లబ్బుల ద్వారా నకిలీలు, మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించవచ్చు. దీని ద్వారా తూనికల్లో మోసాలు, నకిలీ విక్రయాలు, అధిక ధరలు వంటి వాటిని అడ్డుకోవచ్చు. అయితే క్లబ్బుల నిర్వహణకు ప్రభుత్వం కొంతమేర నిధులు కేటాయిస్తే బాగుంటుంది.

– మేశం దుర్గాప్రసాద్, వినియోగదారుల పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు, విస్సాకోడేరు

ఇళ్ల నిర్మాణాలు వేగిరపర్చాలి : కలెక్టర్



సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

వీరవాసరం: పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో మండలంలోని లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు వేగిరపర్చాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. శనివారం మండలంలోని అండలూరులో హౌసింగ్ లేఅవుట్, తోలేరు, నౌడూరు గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను ఆమె పరిశీలించారు. మండలంలో ఇళ్ల నిర్మాణ ప్రగతిని హౌసింగ్ పీడీ ఆమెకు వివరించారు. లేఅవుట్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి నివేదికలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. తోలేరు, నౌడూరులో పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ల మార్పులు, చేర్పులు, కొత్తవి ఏర్పాటుగా పక్కాగా జరగాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఆమె వెంట హౌసింగ్ పీడీ ఆర్‌సీ ఆనందకుమార్, తహసీల్దార్ ఎం.సుందరరాజు, ఎంపీడీఓ కె.జ్యోతి, డీఈ వీఎస్ వేణుగోపాల్, ఏఈ కె.శ్రీరామచంద్ర మూర్తి ఉన్నారు. అలాగే కలెక్టర్ ప్రశాంతి పాలకోడేరులో 51, 53, 57, మోగల్లులో 46వ నంబరు పోలింగు కేంద్రాలను పరిశీలించారు.

కాపులకు అండగా జగన్ ప్రభుత్వం



కాపునేస్తం చెక్కు అందిస్తున్న మంత్రి కారుమూరి, ఎమ్మెల్సీ రవీంద్రనాథ్



సభకు హాజరైన నాయకులు, లబ్ధిదారులు

పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: వైఎస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా కాపు అక్కచెల్లెమ్మలకు సీఎం జగన్ అండగా నిలిచారని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. స్థానిక జెడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో శనివారం వైఎస్సార్ కాపు నేస్తం సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కాపు మహిళలకు ఇప్పటివరకు రూ.39,247 కోట్ల లబ్ధిని ప్రభుత్వం చేకూర్చిందన్నారు. తాను కాపుల ద్వారానే రాజకీయం బాటపట్టానని, మీ ఆశీస్సులతోనే మంత్రి అయ్యానన్నారు. చంద్రబాబు స్కామ్‌లకు పాల్పడగా.. సీఎం జగన్ మంచి స్కీమ్‌లతో ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తూ ఇన్నాళ్లు కాలం గడిపాడని పాపం పండి ఇప్పుడు జైలు జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. 73 ఏళ్ల వయసులో ఉన్న ఎన్టీఆర్‌ని వెన్నుపోటు పొడిస్తే, అదే 73 ఏళ్ల వయసులో చంద్రబాబు జైలుకు వెళ్లాల్సి వచ్చిందన్నారు.

ఎన్నడూ లేని సంక్షేమం : గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా సీఎం జగన్ కాపులకు అత్యధిక సంక్షేమాన్ని అందించారని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. పవన్ కల్యాణ్ రాజకీయపరంగా అవగాహన పెంచుకోవాలని సూచించారు.

మోసం చేసిన ఘనుడు చంద్రబాబు

కాపుల సమస్యలు తీరుస్తానని గతంలో హామీలు గుప్పించిన చంద్రబాబు కాపు జాతిని మోసం చేశారని కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చినిమిల్లి వెంకటరాయుడు విమర్శించారు. కాపుల ఓట్లతో గద్దెనెక్కిన ఆయన కాపు ఉద్యమ నేత ముద్రగడను హింసించారన్నారు. పవన్ కల్యాణ్‌పై కాపు నేతలు వైఎస్సార్‌సీపీ అత్తిలి మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భవానిప్రసాద్, జెడ్పీటీసీ అడ్డాల జానకి, ఎంపీపీ ఆర్ ధనరాజు విమర్శలు గుప్పించారు. మున్సిపల్ కమిషనర్ కేటీ సుధాకర్, ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, మండల అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, నూకల కనకదుర్గ, కాకర్ల విశాలాక్షి, మెట్ల కిరణ్మయి, డాక్టర్ దాట్ల సుందరరామరాజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ అందరి బాధ్యత

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



మంత్రి కొట్టు సత్యనారాయణకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలుపుతున్న మహిళలు

పెంటపాడు: పట్టణాలు, పల్లెలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్, జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాలను ప్రతిఒక్కరు బాధ్యతగా గుర్తించాలని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం తాడేపల్లిగూడెంలోని వీకర్స్ కాలనీ గాంధీ పార్కులో స్వచ్ఛ సర్వేక్షణ్-2 ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కావాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు సహకరించి చెత్తను నిర్మూలించాలన్నారు. చెత్తతో సమరం చేసి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రధానంగా కాలనీల్లో ప్రతిఒక్కరూ శుభ్రత పాటించాలన్నారు. ముందుగా కోతిబొమ్మ సెంటర్ నుంచి బస్టాండ్ వీధికి వెళ్లే దారిలో ఆయన మొక్కలు నాటారు. అనంతరం ఇండియన్ స్వచ్ఛత లీగ్‌లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు నేపర్తి అప్పారావు, దనాల బుల్లెమ్మ, పసుపులేటి దుర్గాప్రసాద్, కొడమంచిలి చంద్రరావు తదితరులను ఆయన సత్కరించారు. మున్సిపల్ కమిషనర్ అనపర్తి శామ్యూల్, మున్సిపల్ ఇంజనీర్ మురళి, పట్టణ పార్టీ నాయకులు కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు, మెప్మా నాయకురాలు బోశం రామలక్ష్మి, మేడపాటి చల్లారెడ్డి, తెన్నేటి జగజ్జీవన్, ముప్పిడి సంపత్‌కుమార్, దింటకుర్తి లీలావతి, వార్డు ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల నీరాజనాలు

తాడేపల్లిగూడెంలోని 1 నుంచి 7 వార్డుల్లో మంత్రి కొట్టు సత్యనారాయణ చేపట్టిన అభివృద్ధి పనులపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు మహిళలు తమ సమస్యలను తెలియజేయగా పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి కొట్టు హామీ ఇచ్చారు. మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

డీఈఓ వెంకటరమణ

పెనుమంట్ర: ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఈఓ ఆర్.వెంకటరమణ అన్నారు. శనివారం మార్టేరులోని బాసంతీదేవి బాలికోన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. గతేడాది టెన్త్ ఫలితాల్లో పాఠశాల వెనుకబడి ఉందని, నూరు శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. రోజూ సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం పెనుమంట్ర ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం సచివాలయ, వైద్యారోగ్యశాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వలంటీర్ల ద్వారా స్థూల నమోదు ప్రక్రియ చేపడుతూ ప్రతి విద్యార్థి పాఠశాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రాప్‌అవుట్స్ లేకుండా చూడాలన్నారు. బాలికల్లో రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఐఎఫ్‌ఏ ట్యాబ్లెట్ల పంపిణీ, జగనన్న గోరుముద్ద పథకాలను సక్రమంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.పద్మజ, ఎంఈఓ ఉంగరాల నాగేశ్వరరావు, వైద్యారోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీవారి సేవలో శాసనసభ స్పీకర్



తులాభారంలో స్పీకర్ తమ్మినేని

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయాన్ని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం శనివారం సందర్శించారు. ముందుగా భీమడోలు మండలం పోలసానిపల్లి వద్ద గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, పార్టీ నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే తలారి ఏర్పాటుచేసిన భారీ కాన్వాయ్‌తో ఆయన కుటుంబ సమేతంగా క్షేత్రానికి చేరుకున్నారు. తూర్పు రాజగోపురం వెలుపల దేవస్థానం ఈఓ వేండ్ర త్రినాథరావు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన శ్రీవారు, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ముఖ మండపంలో అర్చకులు ఆయనకు, ఎమ్మెల్యేకు స్వామివారి శేషవస్త్రాలను కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలకగా, ఈఓ త్రినాథరావు చినవెంకన్న మెమెంటో అందజేశారు. ఆ తర్వాత స్పీకర్ తమ్మినేని, ఆయన కుమారుడు బెల్లం, పట్టిక బెల్లంతో తులాభారం తూగారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, ద్వారకాతిరుమల, దేవరపల్లి పార్టీ మండల కన్వీనర్‌లు ప్రతాపనేని వాసు, కూచిపూడి సతీష్, మండల యూత్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, బంకా అప్పారావు, నరహరిశెట్టి రాజేంద్ర, గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, ట్రస్టుబోర్డు సభ్యులు తొమ్మండ్రు రమేష్, మానుకొండ సుబ్బారావు, తానంకి గంగరాజు, నల్లజర్ల సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్, మండల సచివాలయాల కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని ॥ తిమోతి 4:7

3వ వర్ధంతి సందర్భంగా
హృదయపూర్వక నివాళులు



డాక్టర్ కె.శంకరరావు గారు MBBS., D.CH
ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు,
ప.గో.జిల్లా కో-ఆర్డినేటర్ - హాస్పిటల్ సర్వీసెస్, రిటైర్డ్

వైద్యవృత్తిలో నిస్వార్థంగా సేవలందించి, పేదలకు సహాయ సహకారాన్ని అందించి, విసుగు లేకుండా ప్రేమతో, కనికరంతో, ఓపికతో, దయతో వైద్య సేవలందించి, కుటుంబానికి, బంధువర్గానికి ప్రేమ, ఆప్యాయతలు పంచి, విశ్రాంతి లేని జీవితం గడిపి, నిత్య విశ్రాంతికై ప్రభువు సన్నిధికి చేరినారు. సదా మీ మధుర స్మృతులతో జీవించే

మీ
కుటుంబ సభ్యులు


వర్షానికి జలమయమైన ఏలూరు ఆర్ఆర్‌పేట రోడ్డు


జలమయమైన ఏలూరు ప్రభుత్వాసుపత్రి రోడ్డు

భారీ వర్షం.. రోడ్లు జలమయం

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పలు చోట్ల శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో పాఠశాల, కళాశాలల నుంచి ఇంటికి వెళ్లేందుకు విద్యార్థులు, ఉద్యోగులు అవస్థలు పడ్డారు. ఏలూరు నగరంలో సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. ప్రధాన కూడళ్లు, రోడ్లు జలమయ య్యాయి. వర్షంతో గత కొన్ని రోజులుగా ఉక్కబోతతో అల్లాడుతున్న ప్రజలకు ఉపశమనం లభించింది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, ఏలూరు




వెంకటేశ్వరస్వామి గుడి సెంటర్‌లో నీట మునిగిన మెయిన్ రోడ్డు


ఏలూరు 12 పంపుల రోడ్డు ఇలా


వర్షంలో నగర వాసుల ఇక్కట్లు

రొయ్యల కమీషన్ వివాదంతో ఆత్మహత్య

ముగ్గురిలో ఒకరి పరిస్థితి విషమం

పాలకొల్లు అర్బన్: రొయ్యల కమీషన్ విషయంలో తలెత్తిన వివాదం ముగ్గురు వ్యక్తుల ఆత్మహత్యకు దారితీసింది. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. పాలకొల్లు మండలం తిల్లపూడి గ్రామానికి చెందిన నడపన పద్మారావు అదే గ్రామానికి చెందిన దళిత యువకులు బద్దె ఫెడ్రిక్, సోడదాసి చిరంజీవి, సోడదాసి తాతారావుతో కలిసి కమీషన్ పద్ధతిలో గత కొంత కాలంగా రొయ్యల కొనుగోలు వ్యాపారం చేస్తున్నారు. ఈ వ్యాపార లావాదేవీల్లో దళిత యువకులకు సుమారు రూ.16 లక్షలు పద్మారావు బకాయి పడినట్టు చెబుతున్నారు. ఈ విషయంపై పలు దఫాలు చర్చలు నిర్వహించగా, రూ.5 లక్షలు దళిత యువకులు చెల్లించే విధంగా గ్రామ పెద్దలు తీర్మానించినట్టు చెబుతున్నారు. ఆ సొమ్ము కూడా పద్మారావు చెల్లించకపోవడంతో దళిత యువకులు కుటుంబ సభ్యులతో సహా శనివారం తిల్లపూడి బస్టాండ్ వద్ద దీక్ష చేపట్టారు. వీరికి మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్, జిల్లా అధ్యక్షుడు గుండె నగేష్, నాయకులు కర్ణి జోగయ్య, తండా ఇస్సాక్, పానుకుమట్ల వీరాస్వామి, బద్దె అంతర్వేది సంఘీభావం తెలిపారు. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్సై ఎస్ శ్రీనివాస్, సిబ్బంది శిబిరానికి చేరుకుని విషయం తెలుసుకుని దీక్షను విరమించాలని కోరారు. అలాగే పద్మారావు భార్య నుంచి కూడా ఎస్సై శ్రీనివాస్ సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేస్తుండగా పద్మారావు తన ఇంట్లోకి వెళ్లి తలుపులకు గొళ్లెం పెట్టి ఉరివేసుకున్నాడు. అక్కడే ఉన్న పోలీసులు వెంటనే తలుపులు బద్దలు కొట్టి పద్మారావును హుటాహుటిన పాలకొల్లులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బద్దె ఫెడ్రిక్, సోడదాసి చిరంజీవి తండ్రి మోహన్‌రావులు పురుగులమందు తాగి పద్మారావు ఇంటి వద్ద పడిపోయారు. వీరిద్దరినీ మాలమహానాడు నాయకులు పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే పద్మారావు, ఫెడ్రిక్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, మోహన్‌రావు పరిస్థితి ప్రమాదకరంగా మారిందని వైద్యులు నిర్ధారించారు. ప్రభుత్వాసుపత్రిలో ఉన్న బాధితులను సీఐ కుడుపూడి సతీష్ పరామర్శించారు. ఈ మేరకు రూరల్ ఎస్సై శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేపట్టారు.


తిల్లపూడిలో ఉరివేసుకున్న పద్మారావును ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం


ప్రభుత్వాసుపత్రిలో ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న మోహన్‌రావు


పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బద్దె ఫెడ్రిక్

సాక్షి క్లాసిఫైడ్స్

ప్లాట్ అమ్మకం
భీమవరం గునుపూడి, నరసయ్య అగ్రహారం, పార్కు వీధి, పార్కు దగ్గర 891 చ॥గ॥ల ప్లాట్ నెం. 7 & 8 ఖాళీ స్థలం రూ. 1,80,45,000/- కనీసపు ధరగా నిర్ణయించి వేలం ద్వారా అమ్మబడును.
✆ 98496 36969 98660 27578

Education

ONE SITTING
■ 10th, Inter, Degree, PG, B.Tech, M.Tech, Diploma, LLB, MBA, Agriculture, G.Hort, Fishers, Ph.D, One sitting, All Govt. Jobs. Cont: 9441612679. [M.1221726]

Real Estate

PLOT FOR SALE
■ ఉండ్రాజవరం –పాలంగి మెయిన్‌రోడ్డుకు చేర్చి 316.6 చ.గ. 57x50 కొలతలు గల కమర్షియల్ ఖాళీ స్థలము అమ్మబడును. ఫోన్: 9849704839, 990883135 [G-7696]

■ నిడదవోలు, సంజీవయ్య నగర్ రోడ్ నెంబర్ 3లో పడమర ఫేసింగ్‌తో 220 చ॥గ॥ల ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. ✆ 73820 13156 [B-415]

■ భీమవరం గునుపూడి యనమజులావారి వీధిలో L షేప్‌లో 12.5 సెంట్లు భూమి కన్‌స్ట్రక్షన్స్ అనువైనది అమ్మకమునకు కలదు. సంప్ర॥8374460606. [C-777050]

■ శ్రీరామనగర్ గొరవరం 12వ రోడ్డు సారధి కళ్యాణ మండపం Opp.లో DTCP లేఔట్‌లో Plot No.63, 300 చ॥గ॥ గల స్థలం అమ్మకమునకు కలదు. ఉత్తరం+ పడమర – 150 చ॥గ॥ పడమర 150 చ॥గ॥ 30x45 అడుగుల కొలతలతో అమ్మకమునకు కలదు. సంప్ర: 9248889995. [C-777049]

TO - LET
■ భీమవరం గునుపూడి సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ బిల్డింగ్ 1st ఫ్లోర్ ఆఫీస్ ఫర్నిచర్‌తో అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 90591 11319, (పి.పి.) 9848829068 [P-772854]

FLAT FOR SALE
■ ఏలూరు సిటీ-2 అశోక్‌నగర్ రోడ్ నెం: 2 ఆయుష్ హాస్పిటల్ ఎదురురోడ్డు సౌందర్య రెసిడెన్సీ ఫ్లాట్-601, 3 బెడ్‌రూమ్స్ 2400 చ॥అ॥లు, కారు పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో అమ్మకమునకు ✆ 92901 18119 [B-1585]

■ ఏలూరు సిటీ – రైల్వే స్టేషన్ దగ్గరలో, అన్ని అధునిక వసతులతో నిర్మించబడిన 2 బెడ్‌రూమ్ లగ్జరీ ఫ్లాటు (1200 చ॥అ॥) అమ్మకమునకు కలదు. ఫోన్ : 98481 26426 [V. 2157]

VILLA FOR SALE
■ Super Premium Villas for Sale Beside CM Residence, Tadepalli, AP. 444 Sq.Yards, 8500 Sft with 4 Car Parking. West Facing. Ph : 93953 62464, 94901 96474 [V. 2155]

BUILDING FOR SALE
■ ఏలూరు RR పేట త్రినాథ్ ఫ్యాషన్ ఎదురుగా మెయిన్ రోడ్డుకు దగ్గర వాసావారివీధిలో 130 చ॥గ॥ వెస్ట్‌ఫేస్, G+4 కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. ధర : 1.5 Cr. ఫోన్ : 94901 72062 [V-2162]

■ ఏలూరు, దక్షణపు వీధి, పల్లపు వీధిలోని నిమ్మలవారి సందులో పడమర ఫేసింగ్‌తో 2 అంతస్థుల బిల్డింగ్, 80 గజాలు అన్ని వసతులతో అమ్మకమునకు కలదు. 9247580488 [G-7601]

స్థలం అమ్మబడును
■ భీమవరం గునిపూడి సెంటర్ వీరమ్మ పార్క్ దగ్గర బి.ఎస్.ఎన్.ఎల్. టవర్ ప్రక్కన 116 చ॥ గజముల స్థలము అమ్మబడును. సంప్ర: 8333963125 [P-82]

■ 240 చ॥గ॥ల పడమర DTCP అప్రూవ్డ్ పాలంగి గ్రామములో గల స్థలము అమ్మబడును. సంప్రదించండి : అప్పలరాజు : 80193 22656 [V- 2158]

■ 16 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును. సత్యసాయి జిల్లా NH రోడ్ నుండి 3 K.M-2 బోర్లు పూర్తి నీటి వసతి, చుట్టూ ఫెన్సింగ్ & Farm Pond. 7382525123. [T-4776]

COMMERCIAL SALE
■ Commercial Property for Sale Land Building 1428 Sq.yds 24500 Builtup Area at Saidabad,Hyd. Rent getting 5 Lakhs. Ph: 9849090098 [HA-346]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6167]

BUSINESS OFFER
■ ప్రముఖ ఇంజిన్ ఆయిల్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ / డీలర్స్ కావలెను. సంప్రదించండి. ✆ : 96633 63813 & 79950 63813 [R-110]

■ రాజకీయ రంగంలో అవకాశం, ఎదగాలనే తపనగల స్త్రీ/పు, జనసేవకులు కావలెను. ఆర్థిక సహకారం లభించును. ఫోన్ : 7386275652, 7386425653 [H-793401]

■ ప్రతి వ్యాపార వేత్త ఎదుగుదలకు గొప్ప అవకాశం మీ వ్యాపారాన్ని సులువుగా గుర్తింపు (బ్రాండ్) పొందడానికి అనుకూలమైన అతిపెద్ద ప్లాట్ ఫారమ్ కొరకు సంప్ర: 8143614379. [H-788374]

CHANGE OF NAME
■ I, P Vijay Daniel Raju S/o. P. Nirdoshi Babu Resident of D.No. 7-42, Dondapadu, Eluru, AP has changed my name from P Vijay Daniel Raju to Pandula Vijay Daniel Raju for all future purposes. [HA-5608]

OLDAGE HOME
■ TANMAYEE ఓల్డ్ ఏజ్ హోమ్, విజయవాడ, వృద్ధులు, అనారోగ్యముతో ఉన్న మీ కుటుంబ సభ్యులను మాహోమ్‌లో చేర్పండి మా కుటుంబ సభ్యులవలే చూసుకుంటాము. ఫోన్ 8897730222, 7093911010, 9573000987. [H-189598]

HOMECARE SERVICE
■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) 24 గం॥లు వృద్ధులను, పేషెంట్ల సేవకు, బేబీకేర్, ఇంటిపని, వంటపనికి పనిమనుషులను మీ ఇంటికి పంపగలము ✆ 95420 855 88, 95423 05588 [B-1206740]

Wanted

■ రియల్ ఎస్టేట్ మార్కెటర్స్ కావలెను. రాట్నాలగుంట దగ్గర మా వెంచర్ బుధవారం 10 టు 1 గం॥ ఇంటర్వ్యూ. మంచి జీతంతో పాటు డైలీఫీడింగ్ సంప్ర: 9248121215 [P-772803]

■ ఏలూరు నత్తం పాడులో కస్పెరస్ ఆటోమోటివ్ ప్రై॥లి॥ నందు పార్క్ అండ్ సేల్ కార్లు కొనుగోలు అమ్మకమునకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం. అనుభవమును బట్టి. సెల్: 9502922699 [P-772906]

■ భీమవరం రామ్‌రాజ్ కాటన్ షోరూమ్‌లో రెడీమేడ్, క్లాత్, క్యాష్ కౌంటర్‌లో పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్, సేల్స్‌మెన్స్, కావలెను. సంప్రదించండి: 9963594374 [P-772853]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) హైదరాబాద్; విజయవాడ కొరకు అకౌంటెంట్స్, అడ్మిన్స్, మేనేజర్లు స్త్రీ/పు కావలెను. భోజనం + వసతి + మంచి జీతం కలదు ✆ 94413 81122, 94408 41122 [B-1206739]

■ రామకృష్ణ గ్రూపు, విజయవాడ, హైదరాబాద్ కొరకు లైట్ / హెవీ లైసెన్సు గల 10th P/F 20-30 సం.ల డ్రైవర్లు కావలెను. భో+వ+ జీ: 20,000/- ✆ 94916 51122, 94918 21122 [B-1206741]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP.No.1) విజయవాడ, హైదరాబాద్ మా ఓల్డేజ్ హోం లో వంట చేయుటకు వంట మాస్టర్లు కావలెను. భోజనం+వసతి+ జీతం. ✆ 94406 71190 [B-1206742]

■ గాయత్రి గ్రూపు, VJA, HYD శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధుల సేవకు వంట/ఇంటిపని, బేబీకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15 to 22 వేలు. ఏజెంట్లుకు కమీషన్ 5 వేలు ✆ 62812 08600, 6281208656 [B-1068116]

■ హైదరాబాదులో మా ఇంట్లోనే ఉండి వంట పని చేయుటకు 35 సం॥లు నుండి 55 వయస్సు గల వారు కావలెను. పెన్షన్ తీసుకునే వారు సంప్రదించవద్దు. ✆ : 90638 51568, 88865 50044 [R-139]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్ గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. 91777 36926 [G-801102]

■ గోదారోళ్ల సుబ్రహ్మణ్యం గారి భోజనం హోటల్ నందు పనిచేయుటకు వర్కర్స్ కావలెను. హైద్రాబాద్ హైవే, చౌటుప్పల్. సంప్ర॥ సెల్: 9666683108 [YA-2727]

■ బేకరీ రంగంలో అగ్రగామి సంస్థ నందు పని చేయుటకు అనుభవం ఉన్న సేల్స్‌మెన్స్ & TSI కావలెను. ఈస్ట్ & వెస్ట్ గోదావరి మార్కెట్‌లో ఆసక్తి కలవారు సంప్ర : 77383 51695 [V-11118]

■ మీ దగ్గర స్మార్ట్ ఫోన్ ఉంటే నిజాయితీగా మీ చోటునుండే వర్క్ చేస్తూ మా సపోర్ట్‌తో నెలకు అధిక ఆదాయం సంపాదించవచ్చు. ఇంటర్ పైన చదివి, 20-35 సం॥వారు, ఏలాంటి ఫీజు లేదు. ఫోన్: 96409 66746 [V-797413]

■ హైదరాబాద్‌లో ఇంటిపని, వంటపని మరియు పిల్లలను చూసుకొనుటకు 45సం॥లోపు ఆడ పనివాళ్ళు కావలెను.జీతం:15,000/ భోజన వసతి కల్పించబడును.ఫోన్ : 9059263926 [HA-12267]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్సను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీతం: 18K. హైదరాబాద్: 9640258899, విజయవాడ: 9640648899 [HA-631]

■ కన్సల్టెన్సీ కాదు: VIP ఇండ్లో పెద్దవాళ్ళను చూసుకొవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్లు కావలెను. జీ: 12000-35000/- ఫ్రీ రూమ్ + భోజనం. Hyd. ఫోన్ : 7995365999 [HA-630]

■ నత్తం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ / పురుషులు / నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. KPHB, Hyd. ఫోన్ : 8019117633 [HA 597]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (APNo.1) హైదరాబాద్‌లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం+వసతి, జీతం 15 -16వేలు, ఫోన్ : 9618802390, 9912611122 [H-788525]

■ Wanted Reporters in Each Mandal. All The Districts, Immediate Appointment @ swathi news. Ph : 7997733373 [H-788318]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి వార్డెన్స్, లేడివంట మనుషులు, ఆయాలు, భార్యాభర్తలు, గార్డెన్ పని & ఆవులు చూసుకొనుటకు వాచ్‌మెన్ కావలెను. ఫోన్:9515647797, 9391036931 [HA-11779]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No.1) విజయవాడ శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను. భోజనం + వసతి కలదు. జీ: 15–16వేలు. ✆ 8247500792, 8247500683. [B-1206730]

■ తణుకు షోరూంలో మార్కెటింగ్‌లో 2సం॥ అనుభవంగల షోరూం మేనేజర్స్ (M/F) కంప్యూటర్ ఆపరేటర్(F) కావలెను. అర్హత: డిగ్రీ ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర: 9100994429, 964069902 [P-779457]

■ హైదరాబాద్‌లో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ J.Groupలో పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ మరియు మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. జీతం: 15000 to 25000 (కమీషన్+టీఏ+ఇన్సెంటివ్స్) Qul: 10th to Any Degree. ✆ 73961 85576, 80081 97227 [B-1193167]

■ రామకృష్ణ గ్రూపు, Hyd, VJA, బెంగుళూరు, చెన్నై కొరకు సూపర్‌వైజర్లు, టీం లీడర్లు, అడ్మిన్స్, మేనేజర్లు కొరకు Ex. ఆర్మీ స్టాఫ్ కావలెను. భోజనం+వసతి+మంచి జీతం కలదు ✆ 94916 51122, 94918 21122 [B-1206736]

■ Exciting job Opportunities for the roles of Executives, Asst Managers and Sales Managers across East and west Godavari districts in one of the India's leading Aqua feed supplements and Animal Nutrition Division, interested candidates may WhatsApp their CVs to cell :7386455005 [P-779251]

■ రామకృష్ణ గ్రూపు, విజయవాడ, హైదరాబాద్ కొరకు శ్రీమంతుల ఇళ్ళలో ముసలి వారికి సేవ చేయుటకు ఇంటి/వంట పని, బేబీ కేర్ కొరకు 10th P/F, 19-30 సం. వర్కర్స్ కావ లెను. భో+వ+ జీ. 18 to 21 వేలు. ఏజెంట్లుకు కమీషన్ 5 వేలు. ✆ 86397 56226, 86397 56219 [B-1068113]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) హైదరాబాద్; విజయవాడ కొరకు టెలికాలర్స్, కస్టమర్‌కేర్, మార్కెటింగ్ టీం, అడ్మిన్స్, మేనేజర్లు, అకౌంటెంట్లు, టీమ్ లీడర్లు, సూపర్‌వైజర్లు, 10th ఆపైన చదివిన 25-50 సం॥రాలు కల్గిన స్త్రీ/పు కావలెను. భోజనం + వసతి + మంచి జీతం కలదు ✆ 94413 81122, 94408 41122 [B-1206738]

■ నర్సులు - GNM & ANM, B.Sc. Nursing, & ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. అనురాధ పాలీ క్లినిక్, కార్డియాక్ డయాబెటిస్ కేర్ సెంటర్, విజయనగర్ కాలనీ, పంట కాలువ హైస్కూలు రోడ్డులో 4 రోడ్ల జంక్షన్ దగ్గర, పటమట, విజయవాడ-10. ✆ 74165 47443, 94403 53367 [B-416]

సినిమా వార్తల కోసం లాగిన్ అవ్వండి
www.sakshi.com

Advertise in Classifieds
Rs. 350/- for 4 lines only
Additional Line Rs. 85/-
Best & Affordable Schemes also available.
Automobile
Education
Real Estate
Services
Wanted
సాక్షి

గమనిక
సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించ చాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆలయాల భూములను పరిరక్షిస్తాం

దేవదాయ శాఖ మంత్రి కొట్టు

తాడేపల్లిగూడెం : దాతల ఆశయాలకు అనుగుణంగా ఆలయాల భూములను పరిరక్షిస్తామని డిప్యూటీ సీఎం, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. ఏలూరు జిల్లా ఎంఎం పురం (పల్లపూరు) గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవస్థానానికి అదే గ్రామానికి చెందిన డీసీసీబీ మాజీ చైర్మన్ వట్టి వెంకటరంగ పార్థసారధి కుటుంబీకులు ఎకరా 30 సెంట్ల భూమిని దానంగా రాసిచ్చారు. ఈ మేరకు పత్రాలను తాడేపల్లిగూడెం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం పార్థసారధి పెద్ద కుమారుడు వట్టి రమేష్, ఆయన కుమారుడు పవన్‌కుమార్ మంత్రి కొట్టుకు అందజేశారు. పార్థసారధి కుటుంబీకులు వెంకటరంగ పార్థసారధి, వాసుకి, రమేష్, గంగా భవాని, వసంతకుమార్, ఉమా చంద్రమతిదేవి, వెంకట పవన్‌కుమార్, ఇందులు భూమిని ఆలయానికి దానంగా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ నానమ్మ కోరిక మేరకు వేణుగోపాలస్వామి దేవస్థానానికి ఎకరా 30 సెంట్లు భూమి దానం చేయడం అభినందనీయమన్నారు. దేవదాయచట్టం ప్రకారం ముందుగా 38వ నంబర్ రిజిస్టర్‌లో నమోదుచేసి అనంతరం 43 నంబర్ రిజిస్టర్‌లోకి తీసుకొస్తారని చెప్పారు. స్వామి వారి ధూపదీప నైవేద్యానికి, ఆలయ అభివృద్ధికి, ఉత్సవాల నిర్వహణ వంటి దైవచింతన, భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఈ భూమిపై వచ్చే ఫలసాయాన్ని వినియోగిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువనాయకులు కొట్టు విశాల్, పైడి గంగాధరరావులు ఉన్నారు.


వేణుగోపాలస్వామి దేవస్థానానికి భూమి విరాళ పత్రాలను మంత్రి కొట్టు సత్యనారాయణకు అందిస్తున్న అందజేస్తున్న దాతలు వట్టి రఘురాం, పవన్‌కుమార్

బస్సు ఢీకొని క్లీనర్ మృతి

తణుకు: రెండు స్కూల్ బస్సుల మధ్య ఇరుక్కుని తీవ్ర గాయాలపాలైన బస్సు క్లీనర్ మృతి చెందిన ఘటన శనివారం తణుకులో చోటుచేసుకుంది. తణుకులోని ఓ ప్రైవేటు స్కూలు ఆవరణలో జరిగిన ఈ ప్రమాదంలో ఇరగవరం మండలం అయినపర్రు గ్రామానికి చెందిన ఖండవల్లి పవన్ కుమార్ (23) మృతి చెందాడు. పోలీసులు, మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గత మూడేళ్లుగా పవన్‌కుమార్ స్కూలు బస్సుపై క్లీనర్‌గా పని చేస్తున్నాడు. శనివారం విద్యార్థులను స్కూలుకు తీసుకొచ్చిన అనంతరం బస్సులు ఆవరణలో పార్కింగ్ చేస్తుండగా బస్సు వెనుక ఉన్న పవన్‌కుమార్‌ను డ్రైవర్ గమనించకపోవడంతో రెండు బస్సుల మధ్య ఇరుక్కోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుణ్ని చికిత్స నిమిత్తం తణుకులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పవన్‌కుమార్ బంధువుల ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్సై కె.శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేపట్టారు.


పవన్‌కుమార్ మృతదేహం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దాని పై అదనపు వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 13.10.2023న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 13.10.2023, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1	ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): 1) M/s మద్దాల స్టీల్స్ అండ్ గ్రానైట్స్, డి.నెం. 10-29-9/8 (పాత నెం. 9-9-9), భాగ్యలక్ష్మి పేట, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి-534102, 2) శ్రీమతి మద్దాల రాధ కుమారి, భర్త: మద్దాల త్రిమూర్తులు, హెచ్.నెం. 2-26-1, పల్లపు వీధి, బొమ్మిడి, పశ్చిమ గోదావరి-534411, 3) శ్రీ మద్దాల త్రిమూర్తులు, తండ్రి: మద్దాల సత్యనారాయణ, హెచ్.నెం. 2-26-1, పల్లపు వీధి, బొమ్మిడి, పశ్చిమ గోదావరి-534411, 4) శ్రీ మద్దాల సత్యనారాయణ, హెచ్.నెం. 2-26-1, పల్లపు వీధి, బొమ్మిడి, పశ్చిమ గోదావరి-534411. బకాయి మొత్తం: తేది.31.05.2023 నాటికి బకాయి రూ. 1,67,69,813/- (అక్షరాల ఒక కోటి అరవై ఏడు లక్షల అరవై తొమ్మిది వేల ఎనిమిది వందల పదమూడు రూపాయలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు. **అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు** తాడేపల్లిగూడెం, భాగ్యలక్ష్మి పేట, మద్దాల సత్యం కాంప్లెక్స్, 19వ వార్డు, బ్లాక్ నెం. 4, ఆర్.ఎస్.నెం. 10/1, 10/2, 10/26, 1/1, 10/18, డి.నెం. 10-29-9/ఎ గల 417 చ॥గ॥ విస్తీర్ణంగల కమర్షియల్ భూమి మరియు అందులోనున్న బిల్డింగ్. హద్దులు: ఐటమ్ నెం-1: 208 చ॥గ॥ విస్తీర్ణం: తూర్పు: బోడపాటి రాము, లక్ష్మణరావు, అంజిబాబు, మురళీకృష్ణ, మొ॥ వారి స్థలం-30 అ॥, దక్షిణం: దాట్ల కళ్యాణి నుండి మద్దాల సత్యనారాయణ కొన్న స్థలం (2వ ఐటమ్) 62-6 అ॥, పడమర: 40 అ॥ వెడల్పు రోడ్డు - 30 అ॥, ఉత్తరం: 33 అ॥ రోడ్డు 62-6 అ॥, ఐటమ్ నెం-2: 208 1/2 చ॥గ॥ విస్తీర్ణం: తూర్పు: కుంచర్ల సత్య దుర్గ సాయి కృష్ణ, లక్ష్మీ రవి తేజ వారి స్థలం-30 అ॥, దక్షిణం: కరిమి రాధాకృష్ణ నుండి ఇతరులు కొన్న స్థలం -62-6 అ॥, పడమర: 40 అ॥ వెడల్పు రోడ్డు-30 అ॥, ఉత్తరం: ఇందుకూరి సత్యనారాయణ రాజు నుండి మద్దాల సత్యనారాయణ కొన్న స్థలం – 62-6 అ॥. బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ నెంబర్: 7979920517 రిజర్వు ధర: రూ. 2,50,50,000/- (అక్షరాల రెండు కోట్ల యాభై లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,05,000/-(అక్షరాల ఇరవై ఐదు లక్షల ఐదు వేల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 2,51,000/- (అక్షరాల రెండు లక్షల యాభై ఒక్క వేల రూపాయలు మాత్రమే)
2	ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1) మెసర్స్ సత్య శ్రీనివాస ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి పెరుమాళ్ళ అలివేలు మంగ తాయారు, భర్త: పి సత్య వర ప్రసాద్, హెచ్.నెం. 2-9, SBI ఎటిఎమ్ ఎదురుగా, కాపులపేట, ఉండి-534199, (2) పెరుమాళ్ళ ఫణి కుమార్, తండ్రి: పి సత్య వర ప్రసాద్, హెచ్.నెం. 2-9, SBI ఎటిఎమ్ ఎదురుగా, కాపులపేట, ఉండి-534199, (3) శ్రీ పి సత్య వర ప్రసాద్, తండ్రి: పి నరసింహారావు, హెచ్.నెం. 2-9, SBI ఎటిఎమ్ ఎదురుగా, కాపులపేట, ఉండి-534199, (4) శ్రీ కంపర్ల సరోని శంకర్, తండ్రి: సంతు ప్రసాద్, హెచ్.నెం. 16-17-18, సూరిబీడు వారి వీధి, SBI దగ్గర, భీమవరం-534201. బకాయి మొత్తం: తేది.31.08.2023 నాటికి బకాయి రూ. 2,37,02,309/- (అక్షరాల రెండు కోట్ల ముప్పై ఏడు లక్షల రెండు వేల మూడు వందల తొమ్మిది రూపాయలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు. **అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు** ఐటెం నెం.1: ఉండి గ్రామం, డి.నెంలు. 18-103, 18-114 కలిగిన 25 సెంట్లు లేదా 1210 చ॥గ॥ లేదా 1012 చ॥మీ॥ స్థలం మరియు అందులోని శ్రీ చైతన్య సాయి మోడ్రన్ రైస్ మిల్. హద్దులు: తూర్పు: ములగపాటి అప్పలరాజు & ఇతరుల స్థలం, పడమర: ఇరిగేషన్ బోదె, ఉత్తరం: దిగువ 2వ ఐటెం స్థలం, దక్షిణం: పాలకొల్లు – పాములు రోడ్డు. ఐటెం నెం.2: ఉండి గ్రామంలోని 37 సెంట్లు లేదా 1790.80 చ॥గ॥ లేదా 1504.27 చ॥మీ॥ స్థలం. హద్దులు: తూర్పు: ములగపాటి అప్పలరాజు & ఇతరుల స్థలం, పడమర: ఇరిగేషన్ బోదె, ఉత్తరం: జోగి మునలయ్య స్థలం, దక్షిణం: పై 1వ ఐటెం ఆస్తి. రిజర్వు ధర: రూ. 2,10,00,000/- (అక్షరాల రెండు కోట్ల పది లక్షల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ.21,00,000/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 2,10,000/- (అక్షరాల రెండు లక్షల పది వేల రూపాయలు మాత్రమే) బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ నెంబర్: 8985650225

బ్యాంకరు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి బాకాయిలు ఋణభారాలు లేవు. 1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి. 3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన. పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 20-09-2023, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్లుప్తంగా

వరాల వెంకన్నకు విశేష పూజలు



విశేష అలంకరణలో వరాల వెంకటేశ్వరస్వామి

అత్తిలి: ఈడూరు గ్రామంలో వేంచేసియున్న వరాల వెంకటేశ్వరస్వామి వారికి శనివారం అర్చనలు, ప్రత్యేక పూజలు జరిపారు. వేకువ జామున సుప్రభాతసేవ, తోమాల సేవ నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో పూజాదికాలను నిర్వహించారు. హాజరైన భక్తులకు అన్నదానం చేశారు.

విద్యార్థినులకు బస్‌పాస్‌ల పంపిణీ



తణుకులో బస్ పాస్‌లు పొందిన విద్యార్థినులతో డాక్టర్ శ్రీనివాసులరెడ్డి

తణుకు అర్బన్: తణుకు జాస్తి సీతామహాలక్ష్మి బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు తణుకుకు చెందిన సూర్య ఫౌండేషన్‌చే ఉచిత బస్ పాస్‌లు పంపిణీ చేశారు. శనివారం పాఠశాలలోని 162 మంది విద్యార్థినులకు ఫౌండేషన్ అధినేత కర్రి శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ సూర్యప్రభ దంపతులు, కుమారుడు కర్రి యశ్వంత్ రెడ్డి ఆర్థికసాయంతో ఈ బస్ పాస్‌లు పంపిణీ చేసినట్లు ఆర్టీసీ డిపో మేనేజరు పీఎస్‌వీఎం సత్యనారాయణమూర్తి తెలిపారు.

ఉత్సాహంగా కొనసాగుతున్న వాకర్స్ ఆటల పోటీలు



ఆటల పోటీల్లో పాల్గొన్న వాకర్స్ సభ్యులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ 18వ వార్షికోత్సవం సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ గ్రౌండ్‌లో శనివారం వివిధ ఆటల పోటీలు ఉత్సాహంగాను, ఉల్లాసంగాను జరిగాయి. మహిళలకు, పురుషులకు నడక పోటీలు, షార్ట్‌పుట్ పోటీలు నిర్వహించారు. విజేతలను అభినందించారు. యోగా గురువు బడుగు చంద్రశేఖర్, కార్యదర్శి పి.కుమారస్వామి, కోశాధికారి పి.వి.పరమాత్మ, వ్యవస్థాపక కార్యదర్శి బొండాడ ఐజాక్ రాజేంద్ర, జిల్లా డిప్యూటీ గవర్నర్ ప్రవా శ్రీనివాస్, రాగిరెడ్డి నాగ వర ప్రసాద్, దూలం నాగరాజు, వనచర్ల నాగేంద్ర ప్రసాద్, మాకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మందిరంలో గణపతి హోమం



కృష్ణ మందిరంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని రామచంద్రరావు పేట శ్రీకృష్ణ యోగ ధ్యాన మందిరంలోని అభయ గణపతి స్వామివారికి విశ్వనాథ శర్మ బ్రహ్మత్వంలో శనివారం అభయ గణపతి హోమం జరిగింది. గణపతి పూజ, కలశస్థాపన, నవగ్రహ మండపారాధన, విశేష పూజలు జరిగాయి. మందిర అధ్యక్ష, కార్యదర్శులు కొల్లేపర పాండురంగారా వు, మోహన రాజులు పర్యవేక్షించారు.

అవార్డు గ్రహీతకు సత్కారం



పూర్ణిమా శర్మను అభినందిస్తున్న గ్రంధి, చలంచర్ల

తాడేపల్లిగూడెం : నిరంతర అభ్యాసన నిజమైన అధ్యాపకుని లక్షణమని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పూర్ణిమాశర్మ అన్నారు. శనివారం స్థానిక వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పూర్ణిమ విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల కేటగిరీలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ కేటగిరీలో అవార్డుకు ఎంపికైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాలకవర్గం ఆమెకు ఈ సత్కారం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా పాలకమండలి అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, ప్రిన్సిపాల్ రత్నాకరరావు తదితరులు పూర్ణిమను ఘనంగా సత్కరించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- రావిపాడు, చింతపల్లిలో గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం



రావిపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పెంటపాడు: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన అందిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. చింతపల్లి, రావిపాడు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో చంద్రబాబు సంక్షేమాన్ని విస్మరించారని విమర్శించారు. రాజధాని అభివృద్ధి, స్కిల్ భూకుంభకోణం అంటూ పలు కుంభకోణాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. నేడు ముఖ్యమంత్రి జగనన్న నూరుశాతం పథకాలను అందించడంతో పాటు యువతకు, మహిళలకు విద్యార్థులకు పలు పథకాలను అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. టీడీపీకి తోక పార్టీగా అవతరించిన పవన్‌కల్యాణ్ ముఖ్యమంత్రి చేస్తున్న ప్రతి అభివృద్ధి పథకాన్ని ఎద్దేవా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేలా సీఎం జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఇక్కడ అమలు చేస్తున్న పలు అభివృద్ధి పథకాలు పలు రాష్ట్రాలకు ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌ను ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు పెన్నాడ సూరిబాబు, యువనేత కొట్టు విశాల్, రావిపాడు గ్రామ సొసైటీ అధ్యక్షుడు దేవ వెంకటరమణ,మాజీ సర్పంచ్ ములగాల బాబ్జీ, జెడ్పీటీసీ సభ్యులు ఉప్పులూరి వరలక్ష్మి దాట్ల రామలింగరాజు, పేరిచర్ల కిరణ్‌కుమార్‌రాజు, వింజిమూరి శ్రీనివాస్,వేములమంద జానకిరామరాజు, కొలనువాడ దత్తుడు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కై గాల శ్రీనివాస్, ఎంపీపీ దాసరి హైమావతి, ఎంపీటీసీ బొచ్చల తాతారావు,పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ బుల్లబ్బాయి, ఎస్సీ నాయకులు బట్టు భరతాంజనేయులు, డెక్కపాటి వెంకటరమణ, కళింగ, నగర కార్పొరేషన్ డైరెక్టర్లు సంపతరావు కృష్ణారావు, కర్నాటి కన్నయ్య, చేనేత సొసైటీ మాజీ అధ్యక్షుడు చల్లా లింగమూర్తి, వసల చంటి, కైగాల గణపతి, చల్లా కుమార స్వామి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ముప్పిడి సరోజిని, పాలా గణపతి,దేవరశెట్టి రాంబాబు, చింతపల్లి సర్పంచ్ వేములమంద రాధావెంకటలక్ష్మి, తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో బాలాజీ, పూడి శ్రీనివాస్, దెందుకూరి సూర్యనారాయణరాజు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎమ్పీటీసీ సభ్యులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై సమీక్ష

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. పట్టణంలో ఒకటి నుంచి ఏడువార్డుల వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బందితో ఆయన శనివారం గాంధీ పార్కు వద్ద సమీక్ష నిర్వహించారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



వెంకట్రామన్నగూడెంలో పోషకాహార కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం



తణుకు మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీపీ, తదితరులు

తాడేపల్లిగూడెం రూరల్: పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమని మహిళా సంరక్షణ కార్యదర్శి జరీనా అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని వెంకట్రామన్నగూడెం అంగన్‌వాడీ కేంద్రం నెం.80లో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరీనా మాట్లాడుతూ గర్భిణులు తమ ఆహారంలో పండ్లు, ఆకు కూరలు, చిరు ధాన్యాలను తీసుకోవాలన్నారు. తద్వారా గర్భస్థ శిశువు ఆరోగ్యంగా ఎదుగుతుందన్నారు. ఆరోగ్యవంతమైన శిశువుల ద్వారానే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త జి.దీన స్వరూపారాణి, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్త అవసరం

తణుకు టౌన్: ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ రుద్ర ధనరాజు కోరారు. శనివారం తణుకు మండల పరిషత్ కార్యాలయంలో పోషణ్ మహా మాసోత్సవాల్లో భాగంగా జరిగిన అవగాహనా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తణుకు ఐసీడీఎస్ సీడీపీవో ప్రమోదిని కుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ధనరాజు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహార నియమాల గురించి గ్రామాల్లోని అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య, ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించాలని కోరారు. తక్కువ ఖర్చుతో పోషకాహారాన్ని ఎవరికి వారే తయారు చేసుకునేలా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్, ఎంపీడీవో కే కిరణ్‌కుమార్, అసిస్టెంట్ సీడీపీవో ఎం ఆశారోహిణి, సూపర్‌వైజర్లు సీహెచ్ వెంకటలక్ష్మీ, కృష్ణకుమారి, తణుకు మండలంలోని దువ్వ సెక్టార్ పరిధిలో గల గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



కొమరవరంలో జగనన్న లేఅవుట్‌లో నిర్మాణాలపై అవగాహన ర్యాలీ చేస్తున్న దృశ్యం

తణుకు టౌన్: జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో కే కిరణ్‌కుమార్ కోరారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా తణుకు రూరల్ మండలం కొమరవరం గ్రామంలోని జగనన్న కాలనీలోని ఇళ్ల లబ్ధిదారులకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎమ్పీడీవో మాట్లాడుతూ కొమరవరం గ్రామంలో ఎస్సీ ఏరియాలో 118 ఇళ్ల స్థలాలకు గానూ 56 గృహాలను పూర్తి చేశారని, ఇంకా మిగిలిన గృహాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వెంకట రెడ్డి, గ్రామ కార్యదర్శి ఎస్‌కే సిప్లి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంగవైకల్యం శరీరానికే తప్ప మనస్సుకు కాదు



భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కాకర్ల శ్రీను

తాడేపల్లిగూడెం (టీఓసీ): అంగవైకల్యం శరీరానికే తప్ప మనస్సుకు కాదని వైఎస్సార్ సీపీ 5వ వార్డు ఇంచార్జి కాకర్ల శ్రీను అన్నారు. అంతర్జాతీయ బధిరుల దినోత్సవాన్ని శనివారం స్థానిక సుబ్బారావుపేట భవిత దివ్యాంగుల పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల పిల్లలకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. బహుమతి ప్రధానోత్సవం చేశారు.పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు బాల ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రత్యేక పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యక శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వం అందించే అనేక సంక్షేమాలను అందుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్యూకేషన్ వెల్ఫేర్ కాంద్ర శైలజ, పాఠశాల సిబ్బంది చంద్రకుమారి, కుమారి, దివ్యాంగుల పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో మోదీ ప్రభుత్వం విఫలం

తాడేపల్లిగూడెం (టీఓసీ): కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దళిత రక్షణ యాత్ర జిల్లా జీపు జాతా శనివారం సాయంత్రం తాడేపల్లిగూడెం పట్టణం చేరింది. సీపీఎం పార్టీ పట్టణ కమిటీ పోలీస్ ఐలాండ్ వద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణలు కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించడం విఫలమైందన్నారు. సబ్‌ప్లాన్ చట్టాన్ని రద్దు చేసి దళిత, గిరిజనులకు తీవ్ర అన్యాయాన్ని తలపెట్టారని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు అన్ని రంగాలను అప్పగిస్తున్నారన్నారు. ప్రమాదకర విధానాలను మోడీ అమలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో షేక్ వల్లీ, చైతన్య ప్రసాద్, కర్రి నాగేశ్వరరావు, మడకా రాజు నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా రహదారి నిర్మాణ పనులు

తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం పట్టణంలో మసీదు సెంటర్ - టీటీడీ కల్యాణ మండపం, మహాలక్ష్మీ నగర్ నుంచి టీటీడీ కళ్యాణ మండపం వరకు తారు రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గత నెల ఆగస్టులో ఈ రహదారి నిర్మాణానికి డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. వర్షాలు కారణంగా నిలుపుదల చేశారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.

ఘనంగా వినాయక నిమజ్జనాలు

తాడేపల్లిగూడెం రూరల్: వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమై ఆరవ రోజు కావడంతో శనివారం తాడేపల్లిగూడెం పట్టణం, మండలంలోని వినాయక చవితి ఉత్సవ పందిళ్ళల్లోని స్వామివార్లను నిమజ్జనాలకు తరలిస్తున్నారు. ప్రధానంగా పట్టణంలోని యాలి ఆంజనేయులు వీకర్స్ కాలనీ, టీటీడీ కళ్యాణమండపం, ఆరు వార్డుల్లో నెలకొల్పిన వినాయకులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై స్వామివార్లను పుర వీధుల్లో ఊరేగించారు.

ఉపాధిహామీ పనులు పారదర్శకంగా చేపట్టాలి



అత్తిలిలో సామాజిక తనిఖీ ప్రజా వేదికలో మాట్లాడుతున్న డ్వామా పీడీ రాజేశ్వరరావు

అత్తిలి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పారదర్శకంగా పనులు చేపట్టాలని డ్వామా పీడీ ఎస్టీవీ రాజేశ్వరరావు అన్నారు. అత్తిలి ఛాంబర్ ఆఫ్ కామర్సు భవనంలో గత ఆర్థిక సంవత్సరంలో మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా పీడీ రాజేశ్వరరావు మాట్లాడుతూ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉపాధి పనులకు సంబంధించి కొలతలు ఉన్నవాటిని కొలతల పుస్తకంలో నమోదు చేయాలన్నారు. కొనుగోలు చేసిన సిమెంటు వాడనప్పుడు వేరే పనికి వాడాలని, నిల్వ ఉంచరాదని చెప్పారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించిన ఏడు రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించాలని జిల్లా విజిలెన్స్ అధికారిణి ఎ విజయలక్ష్మి చెప్పారు. అత్తిలి మండలంలో 18 గ్రామ పంచాయతీల పరిధిలో గత ఆర్థిక సంవత్సరంలో 935 పనులను రూ. 7,12,64,194ల అంచనాలతో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలలో పలులోపాలను అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పలు పనులకు సంబంధించి డ్వామా పీడీ రాజేశ్వరరావు రికవరీకి ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో రూ. 45వేలు, ఆర్‌డబ్ల్యూఎస్ విభాగంలో పనులకు రూ. 75వేలు, పంచాయతీరాజ్ విభాగంలో పనులకు సంబంధించి రూ. 1.66 లక్షలు రికవరీ చేయాలని సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎండీ అమీలుజమ, స్టేట్ రిసోర్సుపర్సన్ ఈ పున్నయ్యనాయుడు, ఏపీఓ ఏవీవీఎస్వీ ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ నవ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

దోమలే సమాజానికి ప్రధాన శత్రువులు



వెంకట్రామన్నగూడెం గ్రామంలో దోమల నివారణ కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: దోమలే సమాజానికి ప్రధాన శత్రువులని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు అన్నారు. శనివారం మండలంలోని వెంకట్రామన్నగూడెం గ్రామంలో ఫీవర్‌సర్వే, డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలు వృద్ధి చెందవన్నారు. దోమల నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దోమలు కుట్టకుండా రాత్రి సమయాల్లో దోమ తెరలను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకార్యకర్తలు సుష్మ, ఆశ కార్యకర్తలు కుమారి, వెంకటలక్ష్మి, ఆరోగ్య సహాయకులు కాంతారావు, వలంటీర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీకేఎంయూ 22వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి



రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు, తదితరులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) 22వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సీపీఐ టౌన్ కార్యదర్శి మండల నాగేశ్వరరావు అన్నారు. సెప్టెంబర్ 25, 26, 27 తేదీల్లో బాపట్లలో కాపు కళ్యాణ మండపంలో సభ జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా సభలకు హాజరు కావాలని కోరుతూ పట్టణంలో శనివారం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. బాపట్లలో 25వ తేదీన కూలి దండు ప్రదర్శన అనంతరం సభలకు ముఖ్య అతిధిలుగా సీపీఐ జాతీయ కార్యదర్శి కే.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్‌లు హాజరవుతారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో దాస్యం రాము, బొమ్మిడి కృష్ణ, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మేరిపో జాన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

తణుకు టౌన్: విద్యార్థులు కళాశాలలో ర్యాగింగ్‌కు దూరంగా ఉండి చదువులో ఉన్నతంగా రాణించాలని మండల న్యాయ సేవాదికార కమిటీ నామినేటెడ్ సభ్యుడు ఎం.సుబ్బయ్య కోరారు. శనివారం తణుకులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మండల న్యాయ సేవాదికార కమిటీ, ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు పలు అంశాలు వివరించారు. ఈకార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆర్‌కే ఫణిధర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య, న్యాయవాదులు కౌరు వెంకటేశ్వర్లు, కామన మునిస్వామిలు మాట్లాడుతూ ర్యాగింగ్ నిషేద చట్టం, పోక్సో చట్టం, నార్కోటిక్ డ్రగ్స్, తదితర చట్టాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు ఐవీ నారాయణ, ఎం మారుతీదేవి చౌదరి, ఎస్ విష్ణు వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

30లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి

తణుకు: ఇటీవల 2023 మార్చి, మేలో జరిగిన ఇంటర్మీడియేట్ పరీక్షలతో పటు అంతకు ముందు ఫెయిల్ అయిన మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 2024 మార్చిలో జరిగే పరీక్షలకు హాజరయ్యేందుకు ఫీజును ఈనెల 30లోపు చెల్లించాలని తణుకు ఎస్ఎన్‌వీటీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2023 విద్యాసంవత్సరానికి ముందు ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

28న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

అత్తిలి: ఈనెల 28న అత్తిలి మండల పరిషత్ సర్వసభ్యసమావేశం జరుగుతుందని ఎంపీడీవో ఎండీ ఆమీలుజమ శనివారం ప్రకటనలో తెలిపారు. గురువారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మక్కా సూర్యనారాయణ అధ్యక్షతన జరిగే ఈసమావేశానికి ప్రజా ప్రతినిధులు, మండలస్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

పట్టుబడిన వాహనాలకు 27న వేలం

తణుకు: తణుకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 27న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు సీఐ ఆర్. సత్యవతి తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు సజ్జాపురంలోని స్టేషన్ ఆవరణలో జరిగే ఈ వేలంపాటలో పాల్గొనే వారు రూ. 5 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు స్టేషన్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

యువజనోత్సవాల్లో తణుకు విద్యార్థుల ప్రతిభ

తణుకు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయిలో నిర్వహించిన యువజనోత్సవాలలో తణుకు ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలకు చెందిన విద్యార్థినులు పలు విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కరుటూరి రామకృష్ణ తెలిపారు. ఈపోటీల్లో విజేతలుగా నిలిచిన తమ విద్యార్థులు డిసెంబరు జరిగే రాష్ట్ర స్థాయి యువజనోత్సవాల పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థినులను కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, జాయింట్ సెక్రటరీ చిట్టూరి వెంకట కృష్ణారావు, కల్చరల్ విభాగం అధ్యాపకులు పి శివ ప్రసాద్, కే శ్యామలాదేవిలు అభినందించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): మున్సిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా శనివారం మూడోవ రోజు మున్సిపల్ కార్మికులు పురపాలక సంఘం కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఏఐటీయూసీ, అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తగా నిరసనలో ఏరియా కమిటీ కార్యదర్శి ఓసూరి వీర్రాజు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, కార్మికులు మండేల్లి జయసుధ తదితరులు మాట్లాడారు. యూనియన్ కార్మికులు చంద్రరావు, కాటమరాజు, నాగరాజు, రామకృష్ణ, రవి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

తాడేపల్లిగూడెం: 90102 23729, 90100 68395, 63097 62918

తణుకు: 90108 43311, 90100 51493

Office mail : tpgadvt@gmail.com